
RNI NO TGTEL/25/A3369

సమస్త ప్రక్షాళనం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక : 197 ఎడిటర్ : జె. భాస్కర్, ఆదివారం15-11-2026 పేజీలు : 04 వెల : 2/-



2లో

పంచాయతీ ఎన్నికలను తేలిగ్గా తీసుకోవద్దు.. కూటమి బలపరిచిన అభ్యర్థులే గెలవాలి

- పరిషత్ మరియు మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ప్రభంజనం
- గ్రామాల్లోనూ ప్రభంజనం కొనసాగాలన్న టీడీపీ అధినేత
- రాబోయే 30 ఏళ్లకు ఉపయోగపడేలా నాయకత్వ నిర్మాణం చేపడదామని సంకల్పం
- ఎట్టి పరిస్థితుల్లో గొడవలకు పోవద్దన్న ముఖ్యమంత్రి
- గతం కంటే కూటమికి 25 శాతం ఓటు బ్యాంకు పెరిగిందని వెల్లడి

తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు

ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుంది



రాష్ట్రంలో విధానపరమైన గందరగోళం లేదని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు తెలిపారు. తెలంగాణకు పాలసీ పెరాలసిస్ లేదని, పెట్టుబడులకు అవసరమైన భూములు, నీళ్లు, అనుమతులు, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక విధానాలు రూపొందించామని చెప్పారు.

సమస్త ప్రక్షాళనం– హైదరాబాద్

విద్య, వైద్యం, పరిశ్రమలు, సేవారంగాల్లో రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని చెప్పారు. తెలంగాణకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు రావడంతో పాటు హైదరాబాద్‌కు పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడంలో ఐఎస్బీ, నల్సార్ వంటి విద్యాసంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.

– హైదరాబాద్ లో నెలకొల్పనున్న ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ సైన్సెస్ (PHFI) శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, పీహెచ్ఎఫ్ఐ 2 జూన్ 2028 నాటికి నిర్మాణం పూర్తి చేసి, ప్రారంభించాలని చెప్పారు. అందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు.

– పీహెచ్ఎఫ్ఐ హైదరాబాద్‌కు అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు తీసుకొస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సంస్థ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించడమే కాకుండా, తాను స్వయంగా బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటానని ప్రకటించారు.

– వైద్య రంగంలో హైదరాబాద్‌కు అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చేందుకు పీహెచ్ఎఫ్ఐ దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రిని ప్రారంభించుకున్నామని, మిగతా టిమ్స్ ఆస్పత్రులను కూడా అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.

– గోషామహల్‌లో ఉస్మానియా ఆస్పత్రిని కొత్తగా నిర్మిస్తున్నామని, ఆస్పత్రుల అభివృద్ధి కోసం మొత్తం రూ. 12 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. దేశంతో పాటు మధ్యప్రాచ్య, ఆసియా దేశాలు కూడా పెట్టుబడుల కోసం హైదరాబాద్ వైపు చూస్తున్నాయని చెప్పారు.

– జవహర్‌లాల్ నెహ్రూ గారు ప్రధానమంత్రిగా విద్య, నీటిపారుదల రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారని చెబుతూ, ఆ కాలంలో నెలకొల్పిన ప్రఖ్యాత సంస్థలు, ప్రాజెక్టుల గురించి వివరించారు.

మిగతా 2లో



భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం తుది దశకు చేరుకుంది

భారత్- అమెరికా వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన చాలా సమస్యలు పరిష్కారమయ్యాయని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ పేర్కొన్నారు.

భారత్- అమెరికా వాణిజ్య ఒప్పందం గురించి విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందానికి సంబంధించి సుంకాలతో సహా చాలా సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. మిగిలిన కొన్ని అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయని వివరించారు. త్వరలోనే ఈ ఒప్పందం ఖరారు కావొచ్చని వెల్లడించారు. వాణిజ్య ఒప్పందం చర్చలు తుది దశకు చేరుకున్నాయని స్పష్టం చేశారు. మిగిలిన సమస్యలలో చాలా వరకు మన వైపు ఉన్నవి కావని, అమెరికా వైపు నుంచే ఎక్కువ మార్పులు జరగాల్సి ఉందని చెప్పారు. 'హెచ్‌టీ లీడర్‌షిప్ సమ్మిట్'లో జరిగిన ఒక చర్చా కార్యక్రమంలో పాల్గొన్న జైశంకర్ ఈ మేరకు మాట్లాడారు.

'ఈ ట్రేడ్ డీల్ వల్ల భారత్‌కు కొంత అదనపు ప్రయోజం ఉండాలి'

"వాణిజ్య ఒప్పంద చర్చలు తుది దశకు చేరుకున్నాయి. మిగిలిన సమస్యలలో చాలా వరకు మన వైపు ఉన్నవి కావు. అవి అమెరికా వైపు నుంచే ఎక్కువ మార్పులు జరగాల్సి ఉంది. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం తుది దశలో ఉంది. ఇది రహస్యమేమీ కాదు. ఒప్పందం చివరి దశలో అందరూ కొంత అసహనంతో ఉండటం సహజమే. భారత్‌కు కావాల్సింది ప్రయోజనకరమైన, సమతుల్యమైన వాణిజ్య ఒప్పందం. ఇది ఇతర సమాన ఆర్థిక వ్యవస్థలతో పోలిస్తే

మిగతా 2లో

పేరు మారినా... తీరుమారని భూభారతి

- ధరణి పోయి.. భూభారతి తీరని రైతుల కష్టాలు
- ఎక్కడక్కడే పెండింగ్ దరఖాస్తులు
- రైతులకు పెద్ద సమస్యగా మారిన సెక్షన్ -22ఏ
- క్షేత్రస్థాయి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం
- రెవెన్యూ యంత్రాంగం పనితీరుపై అనుమానాలు
- కార్యాలయాల చుట్టూదరైతన్నల ప్రదక్షిణలు
- సంబంధిత అధికారులకు తెలియకుండానే... రిజిస్ట్రేషన్లు



హైదరాబాద్ : తెలంగాణలో ప్రభుత్వం మారింది.. ధరణి పోర్టల్ స్థానంలో భూభారతి అందుబాటులోకి వచ్చింది. కానీ భూములకు సంబంధించిన సమస్యలతో సతమతమవుతున్న రైతులకు మాత్రం ఇప్పటికీ పూర్తిస్థాయిలో ఉపశమనం లభించడం లేదు. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలో భూ వివాదాలు, రెవెన్యూ రికార్డుల చిక్కులు, నిషేధిత ఆస్తుల జాబితా, పెండింగ్ దరఖాస్తులు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. గతంలో ధరణి పోర్టల్ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నామని చెప్పిన రైతులు, ఇప్పుడు భూభారతి వచ్చిన తర్వాత కూడా తమ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా, పోర్టళ్ల పేర్లు మారుతున్నా భూముల సమస్యలకు మాత్రం పరిష్కారం దొరకడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

భవన నిర్మాణ కార్మికుల సొమ్ముకు భద్రత ఏది?

- భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో అక్రమాలు
- బోగస్ క్లెయిమ్‌లతో బీమా సొమ్ము స్వాహా
- తప్పుడు వ్యక్తుల పేర్లతో క్లెయిమ్‌లు మంజూరు చేస్తున్న కొందరు అధికారులు
- దరఖాస్తు స్థితి గురించి అడిగితే, సాఫ్ట్‌వేర్‌లో ఇబ్బందులున్నాయని దాటవేస్తున్న అధికారులు
- ఈ విషయమై అంతర్గత విచారణ చేస్తున్న ఉన్నతాధికారులు



2

హైదరాబాద్ : సంతోష్‌నగర్‌కు చెందిన రాములయ్య నిర్మాణరంగ కూలీగా పని చేసేవాడు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో 2019లో సభ్యుడి (ర.నం. ఏఎల్‌హెచ్‌వైడీ 25/2019/00272)గా చేరారు. ఆయన 2020లో ప్రమాదవశాత్తు మరణించారు. అయితే కుటుంబ సభ్యులు ఆయన పేరున ఉన్న బీమా సొమ్ము కోసం 2022లో ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని సర్కిల్-25 కార్మిక శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. ఆపై దరఖాస్తు స్థితి గురించి అడిగారు. వారేమో సాఫ్ట్‌వేర్‌లో ఇబ్బందులున్నాయని, ఆన్‌లైన్‌లో రిజిస్టర్ కాలేదంటూ దాటవేశారు. తర్వాత దస్తం పోయిందని చెప్పడంతో 2024లో మరోసారి దరఖాస్తు చేసినా, అది కూడా దొరకడం లేదంటూ దాటవేశారు.



కోస్తాంధ్రకు తుపాను హెచ్చరిక..

18 నుంచి భారీ వర్షాలు!

- బంగాళాఖాతంలో క్రమంగా బలపడుతోన్న అల్పపీడనం
- నవంబర్ 16 సాయంత్రానికి తుపానుగా మారే అవకాశం
- కోస్తాంధ్ర, ఒడిశాలలో 18, 19 తేదీల్లో భారీ వర్షాల సూచన
- సముద్రంలోకి వెళ్లవద్దని మత్స్యకారులకు హెచ్చరిక
- నవంబర్ 15 నాటికి తీరానికి తిరిగి రావాలని అధికారుల సూచన

ఒకే వేదికపైకి ట్రంప్, జిన్‌పింగ్, పుతిన్- వచ్చే వారం చైనాలో

చరిత్రాత్మక త్రైపాక్షిక భేటీ!

వచ్చే వారం చైనాలో జరగనున్న 33వ అపెక్ సదస్సు వేదికగా చైనా, అమెరికా, రష్యా దేశాధినేతలు చారిత్రక త్రైపాక్షిక సమావేశం నిర్వహించనున్నారు.



2లో



2లో

'హసీనాను అలా తీసుకెళ్లాల్సిందే'- బంగ్లాదేశ్‌కు భారత్ కీలక షరతులు!

- షేక్ హసీనాను బంగ్లాదేశ్‌కు పంపేందుకు భారత్ షరతులు విధించింది.
- భద్రత, న్యాయ విచారణకు హామీ ఇవ్వాల్సిందే అని స్పష్టం చేసింది.

"మైనర్ల వయోపరిమితిని 16 ఏళ్లకు తగ్గించాలి"- చట్ట సవరణలకు కేరళ హైకోర్టు కీలక సూచన!

- మైనర్ల వయసు పరిమితిని 18 నుంచి 16ఏళ్లకు తగ్గించేలా చట్టాల్లో మార్పులు పరిశీలించాలని కేరళ హైకోర్టు సూచించింది.
- 16ఏళ్లకే పిల్లల్లో మెచ్యూరిటీ కనిపిస్తోందని అభిప్రాయపడింది.



2లో

తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు

ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుంది

వాటి కారణంగానే దేశంలో దేశం ఆహార కొరత నుంచి మిగులు ఆహార ధాన్యాల స్థాయికి చేరుకుందని చెప్పారు.

– తెలంగాణలోని మారుమూల గ్రామానికి చెందిన విద్యార్థి కూడా న్యూయార్క్ వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో పనిచేసే వారితో పోటీపడే స్థాయికి ఎదగాలని ముఖ్యమంత్రి గారు ఆకాంక్షించారు.

– పెట్టుబడిదారులు, విద్యాసంస్థల విషయంలో తమకు ఎలాంటి వివక్ష లేదన్నారు. ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో తమ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాయని, ఇక్కడే అంతర్జాతీయ స్థాయి విద్య అందుబాటులోకి వస్తోందని చెప్పారు.

– తెలంగాణను 2047 నాటికి అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను రూపొందించామని గుర్తుచేశారు. క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్లుగా రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలను వివరించారు. పెట్టుబడులను ఆకర్షించాలన్న లక్ష్యంతో డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

– రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఉందని, పారిశ్రామికవేత్తలు ఎలాంటి సందేహాలు లేకుండా పెట్టుబడులు పెట్టవచ్చని భరోసా ఇచ్చారు.

– 1960వ దశకంలో నెహ్రూ, ఇందిరాగాంధీ చొరవతో హైదరాబాద్‌లో ఐడీపీఎల్ ఏర్పాటు కావడం వల్లే రాష్ట్రంలో ఫార్మా రంగానికి పునాదులు పడ్డాయని గుర్తుచేశారు. పరిశోధన, అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం వల్ల హైదరాబాద్ ఫార్మా రంగంలో ప్రపంచ స్థాయి గుర్తింపు సాధించిందన్నారు.

– దేశంలోని బల్క్ డ్రగ్స్ ఉత్పత్తిలో 40 శాతం హైదరాబాద్‌లోనే జరుగుతోందని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత ఫార్మా సంస్థ ఎలీ లిల్లీ హైదరాబాద్‌లో ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొస్తోందని చెప్పారు. అనేక అంతర్జాతీయ సంస్థలు గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నాయని తెలిపారు.

– ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రతి ఏటా సుమారు రూ.2,500 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. క్యాన్సర్‌ను నోటిఫైడ్ వ్యాధిగా గుర్తించి, రాష్ట్రంలో రోగుల వివరాలను సేకరించామని చెప్పారు. తెలంగాణ డేటా రిచ్ స్టేట్ అని, ఆరోగ్యశ్రీ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషిస్తే ఏ ప్రాంతంలో ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నాయో తెలుసుకోవచ్చని వివరించారు.

– ఫ్లోరైడ్ సమస్యతో పాటు మూసీ కాలుష్యం నల్గొండ జిల్లా ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. మూసీని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని, నల్గొండ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలంటే మూసీ శుద్ధి తప్పనిసరని స్పష్టం చేశారు.

– ఈ కార్యక్రమంలో పీహెచ్ఎఫ్ఐ చాన్సలర్ డాక్టర్ కె. శ్రీనాథ్ రెడ్డి గారు, ప్రో-చాన్సెలర్ ప్రొ. సంజయ్ జోడ్పే గారు, అఫీషియేటింగ్ వీసీ డాక్టర్ ఎం. విష్ణువర్ధన్ రావు గారు, పారిశ్రామిక వేత్త శ్రీని రాజు గారు, పీహెచ్ఎఫ్ఐ చైర్మన్ రజత్ గుప్తా గారు, బోర్డు మెంబర్ మధుమోహన్ గారితో పాటు పలువురు వైద్యనిపుణులు, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

పేరు మారినా... తీరుమారని భూభారతి

ముఖ్యంగా రిజిస్ట్రేషన్ యాక్ట్‌లోని సెక్షన్ 22ఏ కింద నిషేధిత ఆస్తుల జాబితాలో చేరిన భూములు రైతులకు పెద్ద సమస్యగా మారాయి. గతంలో అనుమతులు పొందిన లేఅవుట్లు, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు (ఎన్‌వోసీలు) ఉన్న స్థలాలు సైతం నిషేధిత జాబితాలోకి చేరడంతో వాటి యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భూములు తమ పేరుపై ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్లు చేసుకోలేకపోవడం, బ్యాంకుల నుంచి రుణాలు పొందలేకపోవడం, అవసరాలకు అనుగుణంగా క్రయవిక్రయాలు జరపలేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలనుకునే వారు కూడా భూములపై స్పష్టత లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరిస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం కొనసాగుతోందని బాధితులు ఆరోపిస్తున్నారు..


మరోవైపు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూ దరఖాస్తులు కూడా రైతులకు భారంగా మారుతున్నాయి. భూభారతి ద్వారా సమస్యలను పరిష్కరించుకునేందుకు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ వాటిపై నిర్ణయాలు తీసుకోవడంలో ఆలస్యం జరుగుతోందనే ఫిర్యాదులు వస్తున్నాయి. ముఖ్యంగా 8జీకి సంబంధించిన వివాదాలు, భూ రికార్డుల సవరణలు, పట్టాదారు హక్కుల నిర్ధారణ వంటి అంశాల్లో స్పష్టత లేకపోవడంతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. సమస్యల పరిష్కారం కోసం పారదర్శకమైన విధానం ఉండాలని, దరఖాస్తుల ప్రస్తుత స్థితి ఏమిటో రైతులకు తెలియజేయాలని బాధితులు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల నుంచి ప్రత్యేక ఆదేశాలు వచ్చినప్పుడే కొన్ని సమస్యలు కదులుతున్నాయనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

ఇక యాచారం, ఇబ్రహీంపట్నం, తుర్కయంజాల్ ప్రాంతాల్లో ఇటీవల వెలుగులోకి వచ్చిన రిజిస్ట్రేషన్ వివాదాలు రెవెన్యూ యంత్రాంగం పనితీరుపై పలు ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. తమకు తెలియకుండానే కొన్ని రిజిస్ట్రేషన్లు జరిగాయని అధికారులు ఫిర్యాదులు చేసి కేసులు నమోదు చేయించినట్లు కథనాలు వెలువడ్డాయి. అయితే రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో సంబంధిత విభాగాల లాగిన్లు, భూముల రికార్డుల పరిశీలన, అనుమతులు వంటి అంశాలు అధికారిక వ్యవస్థ ద్వారానే నిర్వహించబడతాయి. అలాంటప్పుడు సంబంధిత అధికారులకు తెలియకుండా రిజిస్ట్రేషన్లు ఎలా జరిగాయనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ వ్యవహారాల్లో అసలు ఏం జరిగిందనే దానిపై సమగ్ర విచారణ జరిపితేనే వాస్తవాలు బయటపడతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ అంశాలపై వస్తున్న ఆరోపణలకు సంబంధించి అధికారిక విచారణ ద్వారా స్పష్టత రావాల్సి ఉంది.

ఇదిలా ఉంటే, సాదాబైనామాల క్రమబద్ధీకరణ, నాలా కన్వర్షన్, పట్టాదారు పాస్‌పుస్తకాల జారీ వంటి అంశాలు కూడా రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా కందుకూరు మండలంలో సుమారు 20 ఏళ్ల క్రితమే ప్లాట్లుగా మారిన భూములకు ఇప్పుడు ఏ ప్రాతిపదికన కొత్తగా హక్కులు కల్పిస్తున్నారు? గతంలో అనుమతులు పొందిన భూములు తిరిగి వివాదాల్లోకి ఎలా వెళ్తున్నాయి? అనే ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. భూముల హక్కుల విషయంలో ఒకే విధమైన విధానం అమలు చేయాలని, పాత రికార్డులు, అనుమతులు, సంబంధిత పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

ఇక ఇటీవల రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి కోర్టు ధిక్కరణ కేసులో హైకోర్టు ఆరు నెలల సాధారణ జైలు శిక్ష విధించిన పరిణామం కూడా జిల్లా రెవెన్యూ పాలనపై చర్చకు దారితీసింది. భూ



సంబంధిత సమస్యల పరిష్కారంలో న్యాయస్థానాల ఆదేశాలను అమలు చేయడం ఎంత ముఖ్యమో ఈ ఘటన మరోసారి చర్చనీయాంశం చేసింది.

మొత్తంగా రంగారెడ్డి జిల్లాలో భూముల సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. రైతులు, భూముల యజమానులు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి మారాలని కోరుతున్నారు.

కేవలం పోర్టల్ పేర్లు మార్చడం కాకుండా భూ రికార్డుల్లో పారదర్శకత తీసుకురావడం, పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించడం, నిషేధిత జాబితాలోని అర్హమైన భూములపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవడం అవసరమని అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వాలు మారినా రైతుల భూములకు భరోసా కలగకపోతే భూ సంస్కరణల లక్ష్యం నెరవేరుతుందా? అన్న ప్రశ్న ఇప్పుడు రంగారెడ్డి జిల్లా రైతుల్లో ప్రధానంగా వినిపిస్తోంది.

భవన నిర్మాణ కార్మికుల సొమ్ముకు భద్రత ఏది?

దీంతో బాధితురాలు అరా తీయగా, అదే రిజిస్ట్రేషన్ నంబరుపై బోగస్ క్లెయిమ్‌లు సృష్టించి మంచిర్యాల జిల్లా ఖానాపూర్‌లోని ఒక మహిళ పేరిట రెండుసార్లు రూ.6.30 లక్షల చొప్పున రూ.12.60 లక్షల సొమ్ము స్వాహా అయినట్లు వెల్లడైంది. చనిపోయిన రాములయ్య ఫొటోను కొనసాగించి రాములయ్య ఆయన తండ్రి పేర్లను మార్చేసి ఆర్థిక సహాయాన్ని పక్కదారి పట్టించారు.

గరిష్టంగా రూ.6.30 లక్షలు :భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులోని సభ్యులకు ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. సభ్యుడు సహజ మరణం చెందినా, ప్రమాదంలో దుర్మరణం పాలైనా, దివ్యాంగుడైనా పరిహారం చెల్లిస్తుంది. అంత్యక్రియల ఖర్చును కూడా భరిస్తుంది. ఈ పరిహారం గరిష్టంగా రూ.6.30 లక్షలు ఉంటుంది. కార్మికుల కుటుంబాల్లోని ఇద్దరు ఆడపిల్లల వివాహాలకు సాయం అందిస్తుంది. కార్మికురాలైతే ప్రసూతికి నగదు ఇస్తుంది.

మానవతా దృక్పథంతో : బోర్డులో నమోదు కాని కార్మికులు మరణించినా మానవతా దృక్పథంతో కొంత మొత్తం సాయం చేస్తుంది. ఈ పథకాలు అమలుకు రూ.10 లక్షలకు మించిన విలువ ఉన్న నిర్మాణ పనుల్లో 1 శాతం సెస్‌గా ప్రభుత్వం వసూలు చేస్తోంది. ఈ సెస్ రూపంలో ప్రతి సంవత్సరం ప్రభుత్వానికి రూ.800 కోట్ల వరకు వసూలవుతున్నాయి. ఈ సొమ్ముపై వచ్చే వడ్డీతో బోర్డు సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది.

అక్రమాలు ఇలా : చనిపోయిన కార్మికుల పేరిట కాకుండా బోర్డు, సభ్యత్వానికి ఎలాంటి సంబంధం లేని తప్పుడు వ్యక్తుల పేరిట క్లెయిమ్‌లు సృష్టించి సొమ్ము పక్కదారి పట్టిస్తున్నారు.

రెండేళ్ల క్రితం వరకు ఆన్‌లైన్ వ్యవస్థ లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని కొందరు అధికారులు, కిందిస్థాయి సిబ్బంది ఇష్టానుసారం వ్యవహరించారు. రిజిస్ట్రేషన్ వివరాల్లో కార్మికుల, వారి తల్లిదండ్రుల పేర్లను, ఫోన్ నంబర్లను మార్చేసి కుంభకోణాలకు పాల్పడ్డారు.

ఇటీవల ఓ కేసులో ఇంటి పేరుగా 'వి' అని ఉంటే దాన్ని 'వుంటూరిగా' మార్చివేశారు. తండ్రి పేరును 'కిషన్'కు బదులుగా 'రాజం'గా మార్చారు. మరణించిన అసలు వ్యక్తి ఫొటో కొనసాగించి, బీమా పరిహారాన్ని స్వాహా చేశారు.

ఆన్‌లైన్ దరఖాస్తులు వచ్చాక కొందరు మీ-సేవా నిర్వాహకుల పాత్ర ఉంటోంది. హైదరాబాద్‌లో నమోదైన చనిపోయిన వ్యక్తి పేరిట గద్వాలలోని ఒక మీ-సేవా కేంద్రంలో ఒకటి, సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని మీ-సేవా కేంద్రంలో మరొకటి ఇలా దరఖాస్తులు చేయడం గమనార్హం. సంవత్సరాలు గడుస్తున్నా క్లెయిమ్‌లు రాకపోవడంతో వాకబు చేస్తున్న బాధితులు అప్పటికే తప్పుడు పేర్ల మీద క్లెయిమ్ మంజూరైనట్లు తెలుసుకుని ఫిర్యాదు చేయడంతో ఉన్నతాధికారులు అంతర్గతంగా విచారణ జరుపుతున్నారు.

బోర్డులో ఇలా :
నమోదైన కార్మికుల సంఖ్య : 28.72 లక్షల మంది
బీమాకు అర్హులైన వారు : 15.06 లక్షలు
ఇప్పటివరకు మొత్తం క్లెయిమ్‌లు : 3.66 లక్షలు
మంజూరైన క్లెయిమ్‌లు : 2.93 లక్షలు
పదేళ్లలో బోర్డు ఖర్చు చేసిన మొత్తం : రూ.3,299 కోట్లు
సెస్ రూపంలో వసూలైంది

సంతోష్ నగర్ కు చెందిన మంగమ్మ నిర్మాణరంగ కూలీగా పని చేసేవారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో 2019లో సభ్యురాలి(రి.నం. ఏఎల్వోహెచ్వైడీ 25/2019/00272)గా చేరారు. ఆమె 2020లో ప్రమాదవశాత్తు మరణించారు. అయితే కుటుంబ సభ్యులు ఆమె పేరున ఉన్న బీమా సొమ్ము కోసం 2022లో ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని సర్కిల్-25 కార్మిక శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. ఆపై దరఖాస్తు స్థితి గురించి అడిగారు.

వారేమో సాఫ్ట్‌వేర్లో ఇబ్బందులున్నాయని, ఆన్‌లైన్లో రిజిస్టర్ కాలేదంటూ దాటవేశారు. తర్వాత దస్తం పోయిందని చెప్పడంతో 2024లో మరోసారి దరఖాస్తు చేసినా, అది కూడా దొరకడం లేదంటూ దాటవేశారు.

దీంతో బాధితురాలు అరా తీయగా, అదే రిజిస్ట్రేషన్ నంబరుపై బోగస్ క్లెయిమ్లు సృష్టించి మంచిర్యాల జిల్లా ఖానాపూర్లోని ఒక మహిళ పేరిట రెండుసార్లు రూ.6.30 లక్షల చొప్పున రూ.12.60 లక్షల సొమ్ము స్వాహా అయినట్లు వెల్లడైంది. చనిపోయిన మంగమ్మ ఫొటోను కొనసాగించి మంగమ్మ తండ్రి పేర్లను మార్చేసి ఆర్థిక సహాయాన్ని పక్కదారి పట్టించారు.

గరిష్టంగా రూ.6.30 లక్షలు :భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులోని సభ్యులకు ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. సభ్యుడు/సభ్యురాలు సహజ మరణం చెందినా, ప్రమాదంలో దుర్మరణం పాలైనా, దివ్యాంగుడైనా పరిహారం చెల్లిస్తుంది. అంత్యక్రియల ఖర్చును కూడా భరిస్తుంది. ఈ పరిహారం గరిష్టంగా రూ.6.30 లక్షలు ఉంటుంది. కార్మికుల కుటుంబాల్లోని ఇద్దరు ఆడపిల్లల వివాహాలకు సాయం అందిస్తుంది. కార్మికురాలైతే ప్రసూతికి నగదు ఇస్తుంది.

మానవతా దృక్పథంతో : బోర్డులో నమోదు కాని కార్మికులు మరణించినా మానవతా దృక్పథంతో కొంత మొత్తం సాయం చేస్తుంది. ఈ పథకాలు అమలుకు రూ.10 లక్షలకు మించిన విలువ ఉన్న నిర్మాణ పనుల్లో 1 శాతం సెస్ రూపంలో ప్రభుత్వం వసూలు చేస్తోంది. ఈ సెస్ రూపంలో ప్రతి సంవత్సరం ప్రభుత్వానికి రూ.800 కోట్ల వరకు వసూలవుతున్నాయి. ఈ సొమ్ముపై వచ్చే వడ్డీతో బోర్డు సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది.

అక్రమాలు ఇలా : చనిపోయిన కార్మికుల పేరిట కాకుండా బోర్డు, సభ్యత్వానికి ఎలాంటి సంబంధం లేని తప్పుడు వ్యక్తుల పేరిట క్లెయిమ్లు సృష్టించి సొమ్ము పక్కదారి పట్టిస్తున్నారు. రెండేళ్ల క్రితం వరకు ఆన్‌లైన్ వ్యవస్థ లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని కొందరు అధికారులు, కిందిస్థాయి సిబ్బంది ఇష్టానుసారం వ్యవహరించారు. రిజిస్ట్రేషన్ వివరాల్లో కార్మికుల, వారి తల్లిదండ్రుల పేర్లను, ఫోన్ నంబర్లను మార్చేసి కుంభకోణాలకు పాల్పడ్డారు.

ఇటీవల ఓ కేసులో ఇంటి పేరుగా 'వి' అని ఉంటే దాన్ని 'వుంటూరిగా' మార్చివేశారు. తండ్రి పేరును 'కిషన్'కు బదులుగా 'రాజం'గా మార్చారు. మరణించిన అసలు వ్యక్తి ఫొటో కొనసాగించి, బీమా పరిహారాన్ని స్వాహా చేశారు.

ఆన్‌లైన్ దరఖాస్తులు వచ్చాక కొందరు మీ-సేవా నిర్వాహకుల పాత్ర ఉంటోంది. హైదరాబాద్లో నమోదైన చనిపోయిన వ్యక్తి పేరిట గద్వాలలోని ఒక మీ-సేవా కేంద్రంలో ఒకటి, సిద్దిపేట జిల్లా హుస్నాబాద్లోని మీ-సేవా కేంద్రంలో మరొకటి ఇలా దరఖాస్తులు చేయడం గమనార్హం. సంవత్సరాలు గడుస్తున్నా క్లెయిమ్లు రాకపోవడంతో వాకబు చేస్తున్న బాధితులు అప్పటికే తప్పుడు పేర్ల మీద క్లెయిమ్ మంజూరైనట్లు తెలుసుకుని ఫిర్యాదు చేయడంతో ఉన్నతాధికారులు అంతర్గతంగా విచారణ జరుపుతున్నారు.

బోర్డులో ఇలా :
నమోదైన కార్మికుల సంఖ్య : 28.72 లక్షల మంది
బీమాకు అర్హులైన వారు : 15.06 లక్షలు
ఇప్పటివరకు మొత్తం క్లెయిమ్లు : 3.66 లక్షలు
మంజూరైన క్లెయిమ్లు : 2.93 లక్షలు
పదేళ్లలో బోర్డు ఖర్చు చేసిన మొత్తం : రూ.3,299 కోట్లు
సెస్ రూపంలో వసూలైంది : రూ.5,517 కోట్లు.

పంచాయతీ ఎన్నికలను తేలిగ్గా తీసుకోవద్దు.. కూటమి బలపరిచిన అభ్యర్థులే గెలవాలి

ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన మున్సిపల్, పరిషత్ ఎన్నికల్లో ప్రజలు కూటమి ప్రభుత్వానికి చారిత్రక విజయాన్ని అందించారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. పార్టీ ముఖ్యనేతలతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 94 మున్సిపాలిటీల్లో, 3,235 వార్డుల్లో ఎన్డీఏ అభ్యర్థులు ఘన విజయం సాధించారని తెలిపారు. అలాగే 575 జడ్పీటీసీ స్థానాలు, 7,500 కంటే ఎక్కువ ఎంపీటీసీ స్థానాల్లో కూటమి నిలబెట్టిన అభ్యర్థులు జయకేతనం ఎగురవేశారని వివరించారు. ఈవీఎంలు అయినా, బ్యాలెట్ పేపర్లు అయినా, చివరకు పోస్టల్ బ్యాలెట్లలోనైనా ప్రజలు కూటమికే సంపూర్ణ మద్దతు పలికారన్నారు.

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వల్లే గతంతో పోలిస్తే కూటమికి ఓటు బ్యాంకు ఏకంగా 25 శాతం పెరిగిందని చంద్రబాబు తెలిపారు. ఉద్యోగులంతా ప్రభుత్వ విధానాలకు మద్దతుగా నిలిచారని, వైసీపీ తప్పుడు ప్రచారాలను ప్రజలు ఏమాత్రం నమ్మలేదని పేర్కొన్నారు. సుమారు 7 జిల్లాల్లో కూటమి క్లీన్ స్వీప్ చేసిందని, ముఖ్యంగా అనకాపల్లి, మార్కాపురం జిల్లాల ప్రజలు 100 శాతం స్ట్రైక్ రేట్ ఇచ్చారని గుర్తుచేశారు. పోలవరం ఎడమ కాల్వ ద్వారా అనకాపల్లికి నీటిని అందించడం, మార్కాపురం కొత్త జిల్లా ఏర్పాటు, వెలిగొండ ప్రాజెక్ట్ ఫేజ్-1 ఫలాలు ఈ ఫలితాల్లో స్పష్టంగా ప్రతిబింబించాయని విశ్లేషించారు. రాబోయే రోజుల్లో జరగనున్న మరో 23 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులు తిరుగులేని విజయం సాధించాలని నేతలకు దిశానిర్దేశం చేశారు.

అదేవిధంగా గ్రామ పంచాయతీ ఎన్నికలను ఏమాత్రం తేలిగ్గా తీసుకోవద్దని హెచ్చరించారు. గ్రామాల్లో కూడా కూటమి బలపరిచే అభ్యర్థులే గెలవాలని, క్షేత్రస్థాయిలో ప్రజల ఆదరణ ఉన్న మంచి వ్యక్తులను, విద్యావంతులను, యువతను ప్రోత్సహించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సరైన నాయకులను తీర్చిదిద్దుకోవడానికి ఈ ఎన్నికలు చక్కటి అవకాశమని, రాబోయే 30 ఏళ్లకు ఉపయోగపడేలా బలమైన నాయకత్వాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు.

కేంద్రం, రాష్ట్రం, మున్సిపాలిటీలు, జిల్లా పరిషత్‌లలో ఇప్పటికే ఎన్డీఏ అధికారంలో ఉందని, పంచాయతీల్లోనూ మన అభ్యర్థులు గెలిస్తే పాలన, అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా, సజావుగా ముందుకు సాగుతాయని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా పనిచేసినంత కాలం వారు మన వెంటే ఉంటారని స్పష్టం చేశారు. కొందరు కావాలనే హింసను నమ్ముకుంటారని, కానీ కూటమి పూర్తిగా ప్రజాస్వామ్యాన్ని మాత్రమే నమ్ముతుందని చెప్పారు. నాయకులెవరూ ఎట్టి పరిస్థితుల్లోనూ గొడవలకు పోవద్దని, చెడ్డ పేరు తెచ్చుకోవద్దని గట్టిగా హెచ్చరించారు. అధికారాన్ని కేవలం ప్రజలకు మంచి చేయడానికి, వారికి మరింత చేరువ కావడానికి మాత్రమే ఉపయోగించుకోవాలని సీఎం హితవు పలికారు. గెలిచిన ఎంపీటీసీలు, జడ్పీటీసీలు నిరంతరం ప్రజల్లో ఉంటూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం తుది దశకు చేరుకుంది: జైశంకర్

మాకు కొంత అదనపు ప్రయోజనాన్ని కల్పించేలా ఉండాలి. మేము ఆశిస్తున్నది ఇదే. వాణిజ్య ఒప్పందం పూర్తయ్యే సమయానికి అటువంటి స్థితిని చేరుకోవాలనేది మా ఆకాంక్ష. ఈ ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందాన్ని రెండు దేశాల దృష్ట్యా మరింత విస్తృత కోణంలో చూడాలి" అని జైశంకర్ స్పష్టం చేశారు. గతంలో ఆసియా దేశాలతో భారత్ కొన్ని వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని జైశంకర్ తెలిపారు. వాటిలో చాలా దేశాలు భారత్‌కు గట్టి పోటీనిచ్చే ఆర్థిక వ్యవస్థలేనని అభిప్రాయపడ్డారు. ఆ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల ద్వారా ఆశించిన ప్రయోజనాలు తమకు దక్కలేదని అసహనం వ్యక్తం చేశారు. కానీ గత కొన్నేళ్లుగా ఇండియా కుదుర్చుకున్న ఒప్పందాలను గమనిస్తే, అవి చాలా లోతుగా ఆలోచించి, వ్యూహాత్మకంగా, ఆర్థిక కోణంలో సమగ్రంగా అంచనా వేసిన తర్వాతే రూపొందించినవి తన అభిప్రాయమని చెప్పారు. భారత్‌కు అమెరికా అతిపెద్ద మార్కెట్ అని, ఆ దేశంతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడం ఇండియాకు ఎంతో ప్రయోజనకరమని అన్నారు.

అమెరికాతో ఒప్పందం వల్ల భారత్‌కు మేలు : జైశంకర్

"ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన అమెరికా భారత్‌కు అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. కాబట్టి అటువంటి దేశంతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడం భారత్‌కు కచ్చితంగా ప్రయోజనకరమే. అమెరికా విషయానికి వస్తే అధ్యక్షుడు ట్రంప్ తమ దేశ మార్కెట్లను మెరుగుపరచుకోవడానికి అనేక ద్వైపాక్షిక ఒప్పందాలను కుదుర్చుకోవాలని చూస్తున్నారు. ఇప్పుడు అసలు సవాల్ ఏమిటంటే ఇరు పక్షాలకు ఆమోదయోగ్యమైన ఒక మధ్యేమార్గాన్ని కనుగొనడం. ఇది ఏదో అద్భుతంలా, కేవలం సాహసోపేతమైన ఆలోచనలతో లేదా వేగవంతమైన చర్యలతో వెంటనే పూర్తయ్యే పని కాదు. ఎందుకంటే వీటిపైనే ప్రజల ఉపాధి, జీవనోపాధి అవకాశాలు ముడిపడి ఉన్నాయి" అని జైశంకర్ పేర్కొన్నారు.

చైనా బార్డర్‌పై కీలక వ్యాఖ్యలు.. మరోవైపు, చైనాతో భారత్ సరిహద్దు పంచుకోవడంపైనా జైశంకర్ స్పందించారు. చైనాతో భారత్ సరిహద్దు మరింత క్రియాశీలంగా మారిందన్నారు. అందుకే అక్కడ నిరంతరం భారీ సంఖ్యలో సైన్యాన్ని మోహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సరిహద్దు వెంబడి మౌలిక సదుపాయాలను పెంచడానికి న్యూదిల్లీ అనుసరిస్తున్న విధానాన్ని వివరించారు. 2020లో తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో జరిగిన ఘర్షణల తర్వాత ఎల్ఏసీ వెంబడి భారత్ తన సైనిక సామర్థ్యాలను బలోపేతం చేసిందన్నారు. ప్రస్తుతం చైనాతో సరిహద్దు ఒక విధంగా మరింత ఉద్రిక్తంగా మారిందని అభిప్రాయపడ్డారు. "భారత్, చైనాల మధ్య ఉన్న ఆర్థిక అసమానతల గురించి అడిగిన ప్రశ్నకు జైశంకర్ సమాధానిచ్చారు. "1960, 70, 80వ దశకాల్లో ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామికీకరణ జరిగింది. అప్పట్లో అభివృద్ధి చెందుతున్న దేశాలు పారిశ్రామికీకరణ వైపు అడుగులు వేశాయి. 1988లో రాజీవ్ గాంధీ చైనాను సందర్శించిన సమయంలో భారత్, చైనా ఆర్థిక వ్యవస్థలు సమానంగానే ఉండేవి. కానీ 1980వ దశకంలో చైనా ఆధునీకరణ, పారిశ్రామికీకరణ దిశగా భారీ ప్రయత్నాలు చేసింది. దురదృష్టవశాత్తూ, 1980వ దశకంలో భారత్ ఆ అవకాశాన్ని కోల్పోయింది. 1990వ దశకంలో మనం కొన్ని సవరణలు, సంస్కరణలు చేపట్టాం. కానీ ఆ సంస్కరణలను ప్రతి రంగానికి విస్తరిస్తూ, నిరంతరం అభివృద్ధిని కొనసాగించడంలో వెనుకబడిపోయాం" అని జైశంకర్ వివరించారు.

ఒకే వేదికపైకి ట్రంప్, జిన్‌పింగ్, పుతిన్- వచ్చే వారం చైనాలో చరిత్రాత్మక త్రైపాక్షిక భేటీ!

అంతర్జాతీయ రాజకీయాల్లో ఒక అరుదైన, చరిత్రాత్మక ఘట్టానికి రంగం సిద్ధమైంది. చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్, అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వచ్చే వారం చైనాలోని షెన్‌జెన్ నగరంలో ముఖాముఖి సమావేశం కానున్నారు. ఆసియా పసిఫిక్ ఎకనామిక్ కోఆపరేషన్ (ఆపెక్) సదస్సు సందర్భంగా ఈ ముగ్గురు అగ్రనేతలు చరిత్రాత్మక త్రైపాక్షిక భేటీ నిర్వహించనున్నట్లు అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్ అధికారికంగా ప్రకటించింది. ప్రపంచంలోని మూడు అగ్రరాజ్యాల అధినేతలు ఇలా ఒకే వేదికపై త్రైపాక్షిక చర్చలు జరపడం అంతర్జాతీయ దౌత్య చరిత్రలోనే అత్యంత కీలక పరిణామంగా విశ్లేషకులు భావిస్తున్నారు.

సదస్సు వివరాలు, చర్చకు రానున్న ముఖ్యాంశాలివే

నవంబర్ 18-19 తేదీల్లో చైనా వేదికగా 33వ ఆపెక్ ఆర్థిక నేతల సదస్సు జరగనుంది. ఇందులో 21 సభ్య దేశాల అధినేతలు పాల్గొననుండగా, ఈ సదస్సు సందర్భంగానే ట్రంప్, పుతిన్, జిన్‌పింగ్ మధ్య ప్రత్యేక భేటీ జరగనుంది. ఈ అత్యున్నత స్థాయి సమావేశంలో ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు/సంఘర్షణలు, కృత్రిమ మేధస్సు, అణ్వాయుధాల తగ్గింపు వంటి పలు కీలక అంతర్జాతీయ అంశాలపై నేతలు చర్చించనున్నారు.

అమెరికా- రష్యామధ్య ఉన్న కీలకమైన న్యూ స్టార్ట్ (చీవష ఖూూ=ఇ) అణ్వాయుధ నియంత్రణ ఒప్పందం గత ఫిబ్రవరిలో ముగిసింది. దీంతో ప్రపంచంలోని రెండు అతిపెద్ద అణ్వస్త్ర దేశాలపై ఎలాంటి చట్టపరమైన పరిమితులు లేకపోవడంతో ప్రపంచ ఆయుధ నియంత్

తెలంగాణ రాష్ట్రం డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్

అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి ఎస్ రాజు 15 నవంబర్ 2026సంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్రం డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం జిల్లా కేంద్రంలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. ఈ ఎన్నికలలో అసోసియేషన్ సభ్యులందరూ ఏకాభిప్రాయంతో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గ వివరాలను ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా డి. శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎం.డి. అష్ఫాక్ అహ్మద్, ఉపాధ్యక్షులుగా ఎం. రాజ్ కుమార్, జిల్లా కోశాధికారిగా ఎం. సిద్ధయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికల ప్రక్రియ అనంతరం రాష్ట్ర అడహాక్ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విపత్తుల నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలు, ప్రజల ప్రాణాలు మరియు ఆస్తుల రక్షణలో డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ అసోసియేషన్ పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రజలకు తక్షణ సహాయం అందించడంలో అసోసియేషన్ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సంగారెడ్డి జిల్లాలో నూతన కార్యవర్గం సమన్వయంతో పనిచేస్తూ సంస్థను మరింత బలోపేతం చేయాలని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని ఆకాంక్షించారు.అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు డి. శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.డి. అష్ఫాక్ అహ్మద్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న అసోసియేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర నాయకత్వం సూచనలు, సభ్యుల సహకారంతో జిల్లాలో అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని, విపత్తులు మరియు అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు.సంగారెడ్డి జిల్లాలో అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు సభ్యుల ఐక్యత, సమన్వయం మరియు సేవాభావంతో ముందుకు సాగుతామని నూతన కార్యవర్గ సభ్యులు స్పష్టం చేశారు.

పటాన్ చెరువు అభివృద్ధికి ముందడుగు.. పలు కాలనీల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్







సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ఎస్ రాజు 15 నవంబర్ 2026పటానే చెరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా, ఈరోజు 15 నవంబర్ 2026 పలు కాలనీల్లో నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమాల్లో మాద్రి పృథ్వీరాజ్ గారు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారితో కలిసి పాల్గొన్నారు

ఈ సందర్భంగా పటాన్ చెరువు మరియు జేపీ కాలనీ డివిజన్ల పరిధిలోని పలు కాలనీల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మద్ది పృథ్వీరాజ్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

దేశ నిర్మాణానికి బలమైన పునాదులు వేసిన మహానేత ఎవరైనా ఉన్నారంటే నెహ్రు

టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి





సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ఎస్ రాజు 15 నవంబర్ 2026 దేశ నిర్మాణానికి పునాదులు వేసిన జయంతి వేడుకల సందర్భంగా నెహ్రూ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు
ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారి పాలన తర్వాత దేశానికి తొలి ప్రధానమంత్రి నెహ్రూ అయిన తర్వాత భారతదేశ విముక్తి చెందాలంటే భారతీయులంతా ఐకమత్యంగా ఉండాలని కులమత బేధాలు ఉండకూడదని ఎన్నో రకాలుగా ఆయన దేశానికి భారతీయులందరికీ పుస్తకాలను భారతదేశంలో గ్రంథాలయాలుగా మార్చి విద్య బుద్ధులు అందిస్తేనే దేశ ప్రజలంతా నాణ్యమైన సౌకర్యాలు పొందుతారని ప్రోత్సాహాన్ని అందించారు విద్య వైద్యం రంగాలలో ముఖ్యమైన పాత్ర ఉండాలని ఉద్దేశంతో దుష్ప్రచార శక్తులను తరిమికొట్టే విధంగా విద్య బోధనలు అందించేందుకు పాఠశాలల నిర్వహణ దేశం నలుమూలల ఉండాలన్నారు దేశంలో చదువు ఉన్నప్పుడే దేశానికి మేలు జరుగుతుందని ఆయనే కొన్ని పుస్తకాలలో రాశారు సంగారెడ్డి నియోజకవర్గంలో నెహ్రూ విగ్రహాన్ని నెల క్రితమే ఏర్పాటు చేసి ఆ విగ్రహానికి పూలమాలలు వేస్తూ నెహ్రూ జయంతి వేడుకలు బ్రహ్మాండంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి సదాశివపేట మున్సిపల్ చైర్మన్లు వైస్ చైర్మన్లు కొండాపూర్ కంది సదాస్పెట్ మండలం సంగారెడ్డి మండల్ నాలుగు మండలాలకు సంబంధించిన మండల అధ్యక్షులు ఆత్మ కమిటీ వై ప్రభు రామ్ రెడ్డి నరసింహారెడ్డి మల్ రెడ్డి కోన సంతోష్ హిందూ ముస్లిం తేడాలు లేకుండా కుల విభేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా వచ్చారు

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఘన నివాళులు



ఈరోజు సంగారెడ్డి ఐబీ చౌరస్తా వద్ద టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ జగ్గారెడ్డి గారు, శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి గారి ఆధ్వర్యంలో నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
మీ పోలీస్ రఘురాం రెడ్డిసోషల్ మీడియా కోఆర్డినేటర్సంగారెడ్డి నియోజకవర్గం

ఆసుపత్రిలో పరామర్శించిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం



సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి ఎస్ రాజు 15 నవంబర్ 2026
జహీరాబాద్ నియోజకవర్గం లో న్యాల్ కల్ మండలం హద్నూర్ గ్రామం చాకలి మల్లన్న ప్రమాద వశాత్తు చెట్టుపై నుండి పడి గాయపడి పట్టణంలోని సన్రోహా ఆసుపత్రిలో చికిత్స పొందున్న విషయం తెలిసి ఈ రోజు ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై. నరోత్తం గారు ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ లను అడిగి తెలుసుకోవడం జరిగింది,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజ్ కుమార్,శివ కుమార్,షకీల్, యం.మల్లేశం,రమేష్,తదిత రులు ఉన్నారు

పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అక్రమ ఆగడాలపై త్వరలో ధర్నా చేపడతాం - మల్కాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నీరడి ఆంజనేయులు



సమస్త ప్రక్షాళనం– కొండాపూర్ మల్కాపూర్ గ్రామ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఈ అక్రమ వెంచర్లపై త్వరలో ధర్నా చేపడతామని మల్కాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నీరడి ఆంజనేయులు శనివారం సమస్త ప్రక్షణంతో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాపూర్ గ్రామ అభివృద్ధి ధ్యేయం అని అన్నారు. మల్కాపూర్ పరిధిలో ఎన్ని వెంచర్లకు అనుమతులు ఉన్నాయి. అనే అంశం పైన పూర్తి సమగ్ర వివరాలతో త్వరలోనే ప్రెస్ మీట్ నిర్వహిస్తానని అన్నారు. ఇలా అడ్డగోలుగా పుట్టగొడుగుల్లా అక్రమ వెంచర్లు నిర్వహిస్తున్న, గ్రామ సర్పంచ్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఉప సర్పంచ్ ఎందుకు పట్టించుకోవట్లేదు అని ప్రశ్నించారు. వీళ్ళకి ఏమైనా ముడుపులు అందుతున్నాయా అని సందేహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ వెంచర్లలో ఎవరెవరి చేతివాటం ఉన్న వాళ్లు తమ పార్టీకి చెందిన వారైనా వదిలే ప్రసక్తి లేదని అని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో అధికారుల దగ్గర పూర్తి వివరాలు తీసుకొని వీలైతే ఈ వెంచర్లపైన కలెక్టర్ దృష్టి కూడా తీసుకు వెళ్తామని పూర్తి వివరాలు తీసుకొని త్వరలో గ్రామ ప్రజలతో కాంగ్రెస్ పార్టీ నాయకులతో ధర్నా నిర్వహించి అనంతరం ప్రెస్ మీట్ పెడతానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

అమెరికాలో ఆగని విమానయాన సంక్షోభం.. నేడు కూడా వేలల్లో విమానాల రద్దు

అమెరికాలో విమానయాన సంక్షోభం మూడో రోజైన ఆదివారం కూడా కొనసాగుతోంది. ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఏఏ) ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ కమ్యూనికేషన్ వ్యవస్థలో తలెత్తిన సాంకేతిక లోపం కారణంగా విమాన సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. శుక్రవారం నుంచి మొదలైన ఈ గందరగోళంతో వేలాది విమానాలు రద్దవగా, లక్షలాది మంది ప్రయాణికులు విమానాశ్రయాల్లోనే చిక్కుకుపోయారు.విమానయాన ట్రాకింగ్ వెబ్‌సైట్ 'ఫ్లైట్ అవేర్' గణాంకాల ప్రకారం, శనివారం సాయంత్రం 6:45 గంటల (స్థానిక కాలమానం) సమయానికి దేశవ్యాప్తంగా 6,150కి పైగా విమానాలు రద్దు కాగా, మరో 7,300 విమానాలు ఆలస్యంగా నడిచాయి. అంతకుముందు శుక్రవారం సుమారు 9,200 విమానాలు రద్దు కాగా, 7,500 విమానాలు ఆలస్యమయ్యాయి. ఆదివారం నాటి షెడ్యూల్‌లో కూడా ఇప్పటికే 530కి పైగా విమానాలను రద్దు చేసినట్లు శనివారం సాయంత్రమే ప్రకటించారు.

జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్‌లో

108, 102, లో ఉద్యోగ అవకాశాలు

108 ఎమర్జెన్సీ & 102 అమ్మఒడి అంబులెన్స్‌లలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్ (EMTS) మరియు పైలెట్స్ (డ్రైవర్) పోస్టులకు దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు జీవీకే ఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంగారెడ్డి జిల్లా ఈఎంఈ నరేష్ మరియు క్లస్టర్ సామ్రాట్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూజీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 108 ఎమర్జెన్సీ మరియు 102 అమ్మఒడి అంబులెన్స్‌లలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్ (జుమీా) మరియు (డ్రైవర్) ఉద్యోగాల కోసం ఆసక్తి మరియు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నత తెలిపారు.

-ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్ కు కావలసిన అర్హతలు :

ఏఎన్ఎం, జిఎన్ఎమ్, ఎం ఎల్ టి, డి ఎం ఎల్ టి.(ANM),(GNM),(MLT)(DMLT) మరియు(BSC Nursing) బిఎస్సి నర్సింగ్ మరియు డిగ్రీలో బిఎస్సి చేసిన అభ్యర్థులు అర్హులు అని అన్నారు.

వయస్సు : 18 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలి..

-డ్రైవర్లకు కావాల్సిన అర్హతలు

- తప్పనిసరిగా 10వ తరగతి (ూూజ) ఉత్తీర్ణులై ఉండాలని కనీస ఎత్తు 5.4 అడుగులు ఉండాలన్నారు.

వయస్సు 22 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలని హెవీ లేదా ఎల్ ఎం వి(LMV) బ్యాడ్జ్ లైసెన్స్ కలిగి



ఉండాలన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తేదీ నుండి కనీసం 3 సంవత్సరాల డ్రైవింగ్ అనుభవం ఉండాలని తెలిపారు.

-పని చేయాల్సిన జిల్లాలు

- సంగారెడ్డి జిల్లా (పుల్కల్ ,మునిపల్లి, వట్పల్లి , గుమ్మడిదల,జహీరాబాద్ కోహిర్) మండలాలలో ఖాళీలు ఉన్నాయని తెలిపారు.

-దరఖాస్తు విధానం

పై అర్హతలు కలిగి, ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ విద్యార్హతలు, మరియు ఇతర సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లను

మరియు రెండు సెట్స్ జిరాక్స్ కాపీలు 4 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని ఈనెల 16 ,17వ తేదీలలో సంగారెడ్డి కలెక్టర్ ఆఫీస్ లోని 108 ఆఫీసులో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఇంటర్వ్యూలు జరుగుతాయని అన్నారు.క్రింది అడ్రస్ కి రావాలని కోరారు.

ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే ప్రోగ్రామ్ మేనేజర్: 9110711270 డిస్టిక్ మేనేజర్: 8498020412

ఈ యొక్క నెంబర్లకు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు మాత్రమే ఫోన్ చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న

అక్రమ ఆగడాలపై త్వరలో ధర్నా చేపడతాం

- మల్కాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నీరడి ఆంజనేయులు



సమస్త ప్రక్షాళనం- కొండాపూర్ మల్కాపూర్ గ్రామ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఈ అక్రమ వెంచర్లపై త్వరలో ధర్నా చేపడతామని మల్కాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నీరడి ఆంజనేయులు శనివారం సమస్త ప్రక్షణంతో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాపూర్ గ్రామ అభివృద్ధి ధ్యేయం అని అన్నారు. మల్కాపూర్ పరిధిలో ఎన్ని వెంచర్లకు అనుమతులు ఉన్నాయి. అనే అంశం పైన పూర్తి సమగ్ర వివరాలతో త్వరలోనే ప్రెస్ మీట్ నిర్వహిస్తానని అన్నారు. ఇలా అడ్డగోలుగా పుట్టగొడుగుల్లా అక్రమ వెంచర్లు నిర్వహిస్తున్న, గ్రామ సర్పంచ్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఉప సర్పంచ్ ఎందుకు పట్టించుకోవట్లేదు అని ప్రశ్నించారు. వీళ్ళకి ఏమైనా ముడుపులు అందుతున్నాయా అని సందేహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ వెంచర్లలో ఎవరెవరి చేతివాటం ఉన్న వాళ్లు తమ పార్టీకి చెందిన వారైనా వదిలే ప్రసక్తి లేదని అని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో అధికారుల దగ్గర పూర్తి వివరాలు తీసుకొని వీలైతే ఈ వెంచర్లపైన కలెక్టర్ దృష్టి కూడా తీసుకు వెళ్తామని పూర్తి వివరాలు తీసుకొని త్వరలో గ్రామ ప్రజలతో కాంగ్రెస్ పార్టీ నాయకులతో ధర్నా నిర్వహించి అనంతరం ప్రెస్ మీట్ పెడతానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు

ఎంపీఓ హెచ్చరికలు బేఖాతర్..

మండల తహసిల్దార్ ఇది ప్రభుత్వ భూమా...! పట్ట భూమా...! తేల్చకముందే అనుమతులు ఎలా?

సాయంత్రం వేళలో సండే మార్నింగ్ విల్లా వెంచర్ మూసి వెంచర్ లోపల అక్రమ నిర్మాణ పనులు...

రెండు రోజుల్లోనే పంచాయతీ అనుమతులు!

మన్సాన్పల్లి 189 సర్వే నంబర్‌లో అసలు ఏం జరుగుతుంది. ఇదేం వింత?

అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలన్న ఎంపీఓ..

రెండు రోజులకే పంచాయతీ కార్యదర్శి అనుమతులు ఎలా జారీ చేశారు?

అసలు అనుమతులు ఇచ్చారా లేకుంటే అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారా

మండల తాసిల్దార్ దీనిపైన పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్న మన్సాన్పల్లి గ్రామ ప్రజలు

సమస్త ప్రక్షాళనం- కొండాపూర్ కొండాపూర్ మండల పరిధిలోనిమన్సాన్పల్లి లో 189 సర్వే నంబర్‌లో నిర్మాణాల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) హెచ్చరిస్తుండగా.. మరోవైపు కేవలం రెండు రోజుల్లోనే పంచాయతీ అనుమతులు జారీ చేసినట్లు వస్తున్న ఆరోపణలు పలు





అనుమానాలకు తావిస్తున్నాయి. అధికారుల హెచ్చరికలకు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలకు పొంతన లేకపోవడంపై స్థానికంగా ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

హెచ్చరికలతోనే సరిపెట్టారా?

మన్సాన్పల్లిలో అక్రమ నిర్మాణాల దందాపై పలు పత్రికల్లో ప్రచురితమైన కథనానికి స్పందించిన కొండాపూర్ మండల ఎంపీఓ యాదగిరి ఈనెల శుక్రవారం వెంచర్ యజమానులను హెచ్చరించారు. సంబంధిత అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసినట్లు సమాచారం. అయితే ఈ హెచ్చరికలు చేసిన మూడు రోజులు కూడా గడవకముందే సదరు సర్వే నంబర్‌లో పంచాయతీ అనుమతులు జారీ అయినట్లు ప్రచారం జరుగుతుండటంతో అసలు ఏం జరుగుతోందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

రెండు రోజుల్లోనే అనుమతులు ఎలా సాధ్యం?

సాధారణంగా నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తులు అందినప్పుడు సంబంధిత పత్రాలు, భూమి వివరాలు, అవసరమైన అనుమతులు, నిబంధనలను పరిశీలించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియకు వారం నుంచి 15 రోజుల వరకు సమయం పడుతుందని స్థానికంగా చెబుతున్నారు. అలాంటప్పుడు 189 సర్వే నంబర్‌లో దరఖాస్తు చేసుకున్న రెండు రోజుల్లోనే అనుమతులు ఎలా జారీ అయ్యాయి? దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించారా? సంబంధిత భూమి స్వభావం, రెవెన్యూ రికార్డులు, ఇతర శాఖల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్నారా? ఏమైనా అధికారులకు ముడుపులు అందాయా అని మనసుని పల్లి గ్రామ ప్రజలు స్థానికులు మనసుల్లో ప్రశ్నలు వెలువెత్తుతున్నాయి. ఈ ప్రశ్నలకు అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

వివాదాస్పద భూమిలో అనుమతుల మంజూరుపై అనుమానాలు!

మన్సాన్పల్లి 189 సర్వే నంబర్‌కు సంబంధించి 22-ఏ జాబితా, ప్రభుత్వ భూమి, సర్కారు కంచె, ప్రొహిబిటెడ్ జాబితా, కోర్టు కేసులు వంటి అంశాలపై ఆరోపణలు, సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సంబంధిత రెవెన్యూ రికార్డులను పరిశీలించకుండా, భూమి స్థితిగతులపై స్పష్టత తీసుకోకుండా పంచాయతీ అనుమతులు జారీ చేసి ఉంటే అది తీవ్ర పరిశీలనకు అర్హమైన అంశమే. అయితే ఈ భూమి వాస్తవ స్థితి, అనుమతుల చట్టబద్ధతను సంబంధిత శాఖల అధికారిక రికార్డుల ఆధారంగా నిర్ధారించాల్సి ఉంది

ఎంపీఓ ఆదేశాలు అమలు చేస్తున్నారా?

అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దని ఎంపీఓ హెచ్చరించిన నేపథ్యంలో, ఆ తర్వాత జరిగిన పరిణామాలపై అధికారులు దృష్టి సారించారా? సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి అనుమతులు జారీ చేసే ముందు సంబంధిత భూమి వివరాలను పరిశీలించారా? అనుమతుల మంజూరులో నిబంధనలు పాటించారా? అనే ప్రశ్నలు ప్రజల్లో చర్చకు దారితీస్తున్నాయి. ఎంపీఓ హెచ్చరికలు ఒకవైపు.. అనుమతుల మంజూరు మరోవైపు అన్న పరిస్థితిపై ఉన్నతాధికారులు వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది.

మండల తహసిల్దార్, జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరపాలి

మన్సాన్పల్లి 189 సర్వే నంబర్‌లోని భూమి స్వభావం, రెవెన్యూ రికార్డులు, ప్రొహిబిటెడ్ జాబితా వివరాలు, కోర్టు కేసుల స్థితి, పంచాయతీ అనుమతుల మంజూరు ప్రక్రియపై జిల్లా పంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. అనుమతులు ఎప్పుడు దరఖాస్తు చేసుకున్నారు? ఏ పత్రాల ఆధారంగా మంజూరు చేశారు? సంబంధిత అధికారుల పరిశీలన జరిగిందా? నిబంధనల ఉల్లంఘన జరిగితే ఎవరు బాధ్యులు? అన్న అంశాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.

విచారణలో అక్రమాలు లేదా విధి నిర్వహణలో నిర్లక్ష్యం నిర్ధారణ అయితే బాధ్యులైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అధికారుల హెచ్చరికలు కాగితాలకే పరిమితమవుతున్నాయా? లేక నిబంధనల ప్రకారమే అనుమతులు జారీ అయ్యాయా? అన్నది జిల్లా అధికారుల విచారణతోనే తేలాల్సి ఉంది.

స్కూల్ బస్సు బీభత్సం.. 35 మంది చిన్నారులు సేఫ్



సమస్య ప్రక్షాళనం -నర్సాపూర్‌మెదక్ జిల్లా, నర్సాపూర్ పట్టణంలో వత్సల్ గురుకుల ప్రైవేట్ పాఠశాల కు చెందిన బస్సు. స్కూల్ అయిపోయాక పిల్లలను ఇళ్లకు తీసుకెళ్తుంది. బస్సులో నర్సరీ నుండి 7వ తరగతి వరకు చదువుతున్న 35 మంది చిన్నారులు ఉన్నారు. అంతలోనే ఊహించని ఘటన జరిగింది.

బస్సు నడుపుతున్న డ్రైవర్ ప్రభాకర్ కు ఒక్కసారిగా ఫిట్స్ వచ్చాయి.

ఫిట్స్ రావడంతో డ్రైవర్ వాహనాన్ని అదుపు చేయలేకపోయాడు. బస్సు వేగంగా ఎడమ వైపు ఫుట్ పాత్ పైకి దూసుకెళ్లింది.

అక్కడ పార్క్ చేసి ఉన్న ద్విచక్ర వాహనాలను ఢీకొట్టుకుంటూ ముందుకు వెళ్లి ఆగిపోయింది

ఈ ప్రమాదంలో ఫుట్ పాత్ పై ఉన్న ద్విచక్ర వాహనాలతో పాటు ఒక ఆటో వెనుక భాగం దెబ్బతినగా, యాదగిరి అనే వ్యక్తికి చెందిన ద్విచక్ర వాహనం పూర్తిగా ధ్వంసం అయ్యింది

అక్కడే మరో భయానక విషయం.. ప్రమాదం జరిగిన ప్రాంతానికి సమీపంలో విద్యుత్ సరఫరా అవుతున్న రెండు ట్రాన్స్ ఫార్మర్లు ఉన్నాయి. బస్సు గనుక వాటిని ఢీకొట్టి ఉంటే.. పరిస్థితి ఎలా ఉండేదో ఊహించుకోవడానికే భయంగా ఉంది.

అదృష్టవశాత్తూ బస్సులో ఉన్న 35 మంది విద్యార్థులకు పెను ప్రమాదం తప్పింది. చిన్నారులంతా సేఫ్.

బస్సు ఆగిపోగానే స్థానికులు వెంటనే స్పందించి పిల్లలను బయటకు తీసుకొచ్చారు. ఫిట్స్ వచ్చిన డ్రైవర్ ను ఆస్పత్రికి తరలించారు.

కానీ ఇక్కడ పెద్ద ప్రశ్న..

ఫిట్స్ వచ్చే డ్రైవర్ కు స్కూల్ బస్సు ఎలా ఇచ్చారు?

చిన్నారుల ప్రాణాలకు బాధ్యత ఎవరిది? యాజమాన్యం నిర్లక్ష్యమా?

స్కూల్ బస్సు డ్రైవర్లకు రెగ్యులర్ హెల్త్ చెకప్ లు చేస్తున్నారా?

పిల్లల తల్లిదండ్రులు ఇదే ప్రశ్న అడుగుతున్నారు.

35 మంది పిల్లల ప్రాణాలు నిలబెట్టిన ఆ దేవుడికి ధన్యవాదాలు.

ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా స్కూల్ యాజమాన్యాలు, ూూా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి.

ఢిల్లీలో అత్యంత ప్రమాదకర స్థాయిలో వాయు కాలుష్యం



ఢిల్లీలో వాయు కాలుష్యం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరింది. నగరంలో సగటున 348 ూూ× పాయింట్లు నమోదవ్వగా, 48 కేంద్రాల్లో గాలి నాణ్యత 300 పాయింట్లు దాటి వెరీపూర్ కేటగిరీకి చేరుకుంది. ముఖ్యంగా చీ×ా నరేలా వద్ద 429 పాయింట్లతో అత్యధిక కాలుష్యం నమోదైంది. దీనివల్ల ప్రజలకు కళ్ల మంటలు, దగ్గు, శ్వాస సమస్యలు ఎదురవుతున్నాయి. కాలుష్య నియంత్రణలో భాగంగా ఢిల్లీ చీజ=లో +=ూూా-1, 2, 3 ఆంక్షలు అమలు చేస్తున్నారు. బొగ్గు, కట్టెల వినియోగం, డీజిల్ జనరేటర్లపై నిషేధం విధించారు. ఐదో తరగతి వరకు ఆన్లైన్ క్లాసులు నిర్వహిస్తున్నారు.

'సూపర్ ఐస్' క్రూయిజ్ మిస్సైల్- ఇజ్రాయెల్ అమ్ములపొదిలో సరికొత్త బ్రహ్మాస్త్రం!

రక్షణ రంగంలో అగ్రగామిగా ఉన్నటువంటి ఇజ్రాయెల్ తన అమ్ములపొదిలోకి మరో అత్యంత శక్తిమంతమైన అస్త్రాన్ని చేర్చుకుంది. ఇజ్రాయెల్‌కు చెందిన ప్రముఖ రక్షణ సంస్థ రాఫెల్ సరికొత్త, భారీ క్రూయిజ్ మిసైల్ 'సూపర్ ఐస్'ను ఆవిష్కరించింది. ఇది దాదాపు 1000 పౌండ్ల (సుమారు 453 కిలోలు) భారీ పేలుడు పదార్థాలను (వార్‌హెడ్) మోసుకెళ్లగలదని కంపెనీ ప్రకటించింది. ఈ క్షిపణిని ఇంకా గగనతలం, భూతలం, సముద్రం నుంచి ఇలా ఎక్కడి నుంచైనా ప్రయోగించే సామర్థ్యం ఉందని తెలిపింది.

సూపర్ ఐస్ క్షిపణి ప్రత్యేకతలు ఇవే

2021-22 లో విడుదలైన ఐస్ బ్రేకర్ క్షిపణికి ఇది నెక్స్ట్ జెనరేషన్ (తరువాతి తరం) వెర్షన్. పాత ఐస్ బ్రేకర్ కేవలం 250 పౌండ్ల పేలుడు పదార్థాలను మోసుకెళ్లే సామర్థ్యం కలిగి ఉండగా- కొత్త సూపర్ ఐస్ అంతకంటే నాలుగు రెట్లు బరువైన 1000 పౌండ్ల వార్‌హెడ్‌ను మోసుకెళ్తుంది. ఓల్డ్ వెర్షన్ కంటే అధిక బరువు ఉన్నప్పటికీ అంతకంటే వేగంగా ప్రయాణించగలదు. పాత ఐస్ బ్రేకర్ క్షిపణి మొత్తం బరువే 400 కిలోల లోపు ఉండగా, ఈ కొత్త వెర్షన్‌లో వార్‌హెడ్ బరువే అంతకంటే ఎక్కువగా ఉండటం గమనార్హం. ఈ 'సూపర్ ఐస్' మరింత ఎక్కువ దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు. అత్యంత భారీ విధ్వంసం సృష్టించగలదు. సైజ్ పరంగా చూస్తే ఇది అమెరికాకు చెందిన ప్రఖ్యాత తోమహాక్ క్రూయిజ్ క్షిపణిని పోలి ఉంటుంది.

తిమింగలం ఆకారంలో మిసైల్- కచ్చితత్వంతో దాడి

చూడటానికి క్షిపణిలా కాకుండా ఇది పైన నలుపు, కింద లేత రంగు, గుండ్రటి ముక్కు భాగం కలిగి ఒక తిమింగలం ఆకారంలో ఇది కనిపిస్తుంది.

మల్టీ డొమెన్ సామర్థ్యం- దీని ప్రత్యేక డిజైన్ కారణంగా యుద్ధ విమానాలు, నౌకలు, భూతల లాంచర్ల నుంచి ఎక్కడి నుంచైనా కూడా సులభంగా ప్రయోగించవచ్చు.

శత్రువులకు అందని వేగం- తక్కువ ఎత్తులో ప్రయాణిస్తూ ఇది స్వయంచాలకంగా (అటానమస్) పనిచేస్తుంది. అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉన్న శత్రు స్థావరాలపై ఆకస్మిక దాడి చేయడం దీని ప్రధాన బలం. శత్రు రాడార్లకు చిక్కి, వారు రక్షణ చర్యలు తీసుకునేలోపే లక్ష్యాన్ని కచ్చితత్వంతో ధ్వంసం చేస్తుంది. ఆ తక్కువ సమయంలో శత్రువులు తమను తాము రక్షించుకోవడం దాదాపు అసాధ్యం.

ఇంతటి భారీ వార్‌హెడ్ ఉన్నప్పటికీ ఇజ్రాయెల్ తమ వద్ద ఉన్న అన్ని ప్రధాన యుద్ధ విమానాలైన ఖీ-35, ఖీ-16, ఖీ-15 ల నుంచి ఈ సూపర్ ఐస్ క్షిపణిని సులభంగా ప్రయోగించవచ్చు.

జీపీఎస్ లేకుండానే!

ఈ క్షిపణి జీపీఎస్ లేకుండానే ప్రయాణిస్తుంది. శత్రువులు శాటిలైట్ నావిగేషన్ లేదా జీపీఎస్ సిగ్నల్స్ జామ్ చేసినా, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ ప్రయోగించినా ఈ క్షిపణి ఆగదు. ఇందులో ఎలక్ట్రో- ఆప్టికల్ గైడెన్స్ సిస్టమ్ కెమెరాలు, ఇమేజ్ రికగ్నిషన్ టెక్నాలజీ సాయంతో లక్ష్యాన్ని గుర్తించి అత్యంత కచ్చితత్వంతో ధ్వంసం చేస్తుంది. అవసరమైతే ప్రయోగించిన తర్వాత కూడా మానవ నియంత్రణ ద్వారా దీనిని మార్గనిర్దేశం చేయొచ్చు. టార్గెట్‌ను బట్టి ఏ కోణంలో, ఏ సమయంలో పేలుడు పదార్థాలు పేలాలనేది ముందుగానే సెట్ చేసే వీలుంది. ఎలాంటి ప్రతికూల వాతావరణంలో అయినా ఇది పనిచేస్తుంది. అయితే సూపర్ ఐస్ కచ్చితంగా ఎంత దూరం ప్రయాణిస్తుంది? దీని ధర ఎంత? ఇది ఇప్పటికే సైన్యంలోకి చేరిందా లేదా అనే విషయాల్ని రాఫెల్ సంస్థ ఇంకా వెల్లడించలేదు. గతంలోని ఐస్ బ్రేకర్ క్షిపణి పరిధి

Printed, Published and Owned by J BHASKER, and Printed at Sunday Printing Press, H.No.361, Bhagyalaxmi Colony, Quthbullapur, MEDCHAL MALKAJGIRI, Telangana- 500054. and Published from H.No.3-87, Gangaram, Marepalli, Kondapur, SANGAREDDY, TELANGANA - 502306.. Editor: J BHASKER. PRGI NO : TGTEL/25/A3369 Email: samastaprakshalanam@gmail.com. Phone No: 9959479375, 9398191920.